# KRISHNA DISTRICT COMMON EXAMINATION BOARD

**REVISION TEST -3 FRIST LANGUAGE TELUGU 10th Class**

పునశ్చరణ పరీక్ష – 3

(సిలబస్ : శతక మధురిమ, మా ప్రయత్నం, మాణిక్యవీణ, అరణ్యకాండ)

తరగతి : 10వ (గరిష్ట మార్కులు : 25) సమయం :1.00 గంట విద్యార్థి పేరు: .............................................. రోల్ నెంబరు : .................

---

## I. అవగాహన – ప్రతిస్పందన 4 మా

కింది పద్యమునకు ప్రతిపదార్థం రాయండి. 1×4 = 4 మా

1. "నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించునా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమెశుక్తిలోబడి మణిత్వము గాంచు సమంచితప్రభన్
బౌరుషవృత్తులిట్లధము మధ్యము నుత్తము గొల్చువారికిన్ "

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత : 12 మా

**కింది ప్రశ్నలలో ఏదేని 2 ప్రశ్నలకు 4 లేక 5 వాక్యాలలో జవాబులు రాయండి. 2×2 = 4 మా**

2. 'మాణిక్య వీణ' గేయ కవి 'విద్వాన్ విశ్వం' గురించి రాయండి.
3. 'పీఠిక' ప్రక్రియను వివరించండి. 4. 'మారీచుడు' పాత్ర స్వభావాన్ని తెలపండి.

**కింది వానిలో ఏవేని 2 ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి. 2×4= 8 మా**

5. చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను వివరించండి.
6. రావణుడు సీతను అపహరించిన విధానాన్ని వివరించండి.
7. పాఠశాలలో జరిగే భాషోత్సవానికి విచ్చేసిన శతక కవిని ఇంటర్వ్యూ చేయడానికి ప్రశ్నావళి తయారు చేయండి.

## III. భాషాంశాలు: 9×1 = 9 మా

,8. 'మిమ్ము మాధవుడు రక్షించుగాక' – ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించండి.

9. రుగ్మత ఉన్న ఈ సమాజానికి చికిత్స అవసరం. (గీత గీసిన పదానికి అర్థం రాయండి)

10. మిన్ను విరిగి మీద పడినా చలించనివాడు ధైర్యశాలి.
(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించి, విడిగా రాయండి)
ఎ) చెట్టు, వృక్షం బి) మేఘం, మబ్బు సి) ఆకాశం, నింగి డి) కొండ, అద్రి

11. న్యాయం తప్పి ప్రవర్తించరాదు. (వికృతి పదం రాయండి)

12. సింహాలు గొబ ల్లో నివసిస్తున్నాయి. (ప్రకృతి పదం గుర్తించి, విడిగా రాయండి)
ఎ) గుహ బి) నీరు సి) కొలను డి) బండ

13. మేము + అంతా – సంధి పదాలను కలిపి రాయండి.

14. కింది వానిలో నఞ్ తత్పురుష సమాస పదాన్ని గుర్తించండి.
ఎ) బుద్ధిహీనుడు బి) అసాధారణం సి) మానవచరిత్ర డి) రెండు చేతులు

15. కరోనా కాలంలో పెక్కు మంది ప్రముఖులు కాలధర్మం చెందారు.
(ఈ వాక్యంలోని జాతీయం గుర్తించి రాయండి)

16. 'మీరు రావచ్చు' – ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.
ఎ) ప్రశ్నార్థకం బి) అనుమత్యర్థకం సి) ఆశీరర్థకం డి) శత్రర్థకం

x=x=x=